క్లుప్తంగా

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

వెల్దండ: మండలంలోని కొట్రా గ్రామానికి చెందిన లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం నాయకుడు బాలస్వామి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. కృష్ణ, వెంకట్, నారాయణ, శ్రీశైలం,యాదయ్య, రాములు తదితరులు ఉన్నారు.

మార్మోగిన శివ నామస్మరణ



కల్వకుర్తిరూరల్: పట్టణంలో గురుస్వామి ఆనంద్‌గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం శివమాలధారులు శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివనామస్మరణ మార్మోగింది. శివస్వాములకు బీసీ గురుకుల పాఠశాల ప్రిన్స్‌పాల్ సరిత సహకారంతో అన్నదానం చేశారు. తర్నికల్, కల్వకుర్తి శివస్వాములు హాజరయ్యారు.

సీఎంగా రేవంత్ రెడ్డి ఎంపిక హర్షణీయం

చారకొండ: రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా సీఎం రేవంత్‌రెడ్డిని ఎన్నుకోవడం హర్షణీయమని కాంగ్రెస్ సీనియర్ మండల నాయకుడు జూపల్లి వెంకటయ్య యాదవ్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా కాంగ్రెస్ అధిష్టానం తీసుకున్న నిర్ణయంపై ప్రజలు సంబురాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

కొత్తగూడెం ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



పెద్దకొత్తపల్లి: కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కల్వకోలు సీపీఐ నాయకులు బుధవారం కొత్తగూడెంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఏసయ్య, విజయుడు, లక్ష్మీనారాయణ, కుర్మయ్య, ప్రకాశ్, శేఖర్, రాములు, రామస్వామి, ఉస్సేన్, ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.25 వేల విరాళం

వెల్దండ: మండలంలోని కొట్రలో కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన దాత పురుషోత్తంరావు విరాళం అందించేందుకు ముందుకువచ్చారు. బుధవారం దాత ఆలయ కమిటీ సభ్యులకు రూ.25వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు అంజయ్యగౌడు, సాయిల్‌గౌడు, నాగేష్‌గౌడు, వెంకటయ్యగౌడు తదితరులు ఉన్నారు.

మాదిగలకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలి

కొల్లాపూర్ రూరల్: రాష్ట్రంలో కొలువుదీరనున్న కాంగ్రెస్ కొత్త ప్రభుత్వంతో మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారికి ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని మాదిగ దండోరా జిల్లా అధ్యక్షుడు డీకే కుమార్ మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని నార్లాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. మంత్రి వర్గంలో మాదిగలకు న్యాయం చేయాలన్నారు. ఉప ముఖ్యమంత్రి ఇవ్వకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో దండోరా నాయకులు పాల్గొన్నారు.

చిన్నారులకు పలకల పంపిణీ



కల్వకుర్తిరూరల్: మండలంలోని ఎల్లికట్ట అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు మనసేవా సమితి ఆధ్వర్యంలో పలకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వేణు మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా పలకలు అందించినట్లు పేర్కొన్నారు. చంద్రకళ, సైదులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రత్న ప్రభాకర్ రెడ్డి వర్ధంతి

కొల్లాపూర్ రూరల్: మండలంలోని మాచినేనిపల్లిలో సామాజిక సేవకుడు దివంగత రత్నప్రభాకర్ రెడ్డి 4వ వర్ధంతిని బుధవారం స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. కొల్లాపూర్‌లోని విశ్వశాంతి వృద్ధాశ్రమంలో పండ్లు, అన్నదానం చేశారు.


నాగర్‌కర్నూల్‌లో


ఉప్పునుంతలలో


పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరంలో


తెలకపల్లి సిద్ధార్థ మోడల్ పాఠశాలలో..


పెద్దకొత్తపల్లిలో..


లింగాలలో..

అంబేడ్కర్‌కు ఘన నివాళి

నాగర్‌కర్నూల్‌రూరల్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 67వ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహానికి అంబేడ్కర్ యువజన సంఘం, కులసంఘాలు, అంబేడ్కర్ ఐడియాలజీ మిషన్, ఉద్యోగ సంఘాల నాయకులతో పాటు పలువురు వేర్వేరుగా పూలమాల వేసి నివాళులర్పించారు. స్వేచ్ఛ, సమానత్వం కోసం డా.బీఆర్ అంబేడ్కర్ ఎంతో కృషి చేశారని వక్తలు పేర్కొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, వెన్నచర్లలో రాధాబాలస్వామి, కల్వకోలులో కోళ ఏసయ్య, ముష్టిపల్లిలో చంద్రశేఖర్, నాగమ్మలు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలు కొనియాడారు.

కొల్లాపూర్: పట్టణంలో అంబేడ్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు రంగినేని జగదీశ్వరుడు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ మాలల చైతన్య సమితి నాయకులు పట్టణంలోని విశ్వశాంతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. శ్రీవాణి విద్యానిలయంలో వృద్ధులకు రంగినేని జగదీశ్వరుడు దుస్తులు పంపిణీ చేశారు. బీఎస్పీ నాయకులు కదిరెపాడు కృష్ణయ్య, పరుమాల ప్రకాష్, విష్ణు, బంకల లక్ష్మణ్‌తో పాటు తెలంగాణ మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్: పట్టణంతో పాటు కుడికిల్ల, అంకిరావుపల్లి, ఎన్మన్‌బెట్ల, జవాయిపల్లి, ఎల్లూరు, నార్లాపూర్, మొలచింతలపల్లి , సింగోటం తదితర గ్రామాల్లో అంబేడ్కర్‌కు నివాళి అర్పించి ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: కాంగ్రెస్, బీఆర్ఎస్, అంబేడ్కర్ సంఘం, వివిధ సంఘాల ఆధ్వర్యంలో పట్టణంతో పాటు పలు గ్రామాల్లో అంబేడ్కర్‌కు నివాళులర్పించారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం పూలమాల వేశారు. విజయ్‌గౌడ్, గోవర్ధన్, జంగయ్యతోపాటు కౌన్సిలర్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల: మండల కేంద్రంతోపాటు వెల్టూర్, పెనిమిళ్ల, తాడూరు, గువ్వలోనిపల్లి, జప్తీ సదగోడు, కాంసానిపల్లి గ్రామాల్లో ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటానికి నాయకులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ తిప్పర్తి అరుణ, సర్పంచ్ కట్టా సరిత, నర్సింహారెడ్డి, అనంతరెడ్డి, కుర్మయ్య, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల కేంద్రంతో పాటు మల్లేశ్వరం, జటప్రోలు, కొండూరు గ్రామాల్లో అంబేడ్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలు సాధిద్దామన్నారు. సర్పంచ్ తిరుపాటి నాగరాజు, బాలరాజు, అరుణ్, రాజేష్, సురేందర్‌గౌడ్, మతీన్, ఎస్‌కే ఖాజా, పాల్గొన్నారు.

తెలకపల్లి: మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ పాఠశాలతో పాటు వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హెచ్‌ఎం శ్రీనివాస్ గౌడ్, ప్రిన్సిపాల్ శివప్రసాద్, డైరెక్టర్ సువర్ణ, రామస్వామి, రమేష్‌గౌడ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

లింగాల: మండలంలోని అంబట్‌పల్లి, కోమటికుంట, దారారం, రాయవరం తదితర గ్రామాల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతి నిర్వహించారు. డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు కొయ్యల శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు బుడ్డయ్య, షఫీ, భాస్కర్, శివ, రమణ, ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంతో పాటు పెద్దాపూర్, రాచూర్, కుప్పగండ్ల తదితర గ్రామాల్లో అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. సర్పంచ్ భూపతిరెడ్డి, నాయకులు మోతిలాల్‌నాయక్, వెంకటయ్యగౌడ్, అర్జున్‌రెడ్డి, పర్వత్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

మన్ననూర్: అమ్రాబాద్ మండలంలోని మన్ననూర్, ప్రశాంతి నగర్, మాచారం, వెంకటేశ్వర్లబావి, తుర్కపల్లి, వటువర్లపల్లి తదితర గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు నాయకులు, అధికారులు, పూలమాలలు వేశారు.

అమ్రాబాద్: అమ్రాబాద్, పదర మండలాల్లో అంబేడ్కర్ వర్ధంతిని నిర్వహించారు.

తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో నిర్వహించిన అంబేడ్కర్ వర్ధంతిలో అంబేడ్కర్ యూత్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

కోడేరు: మండల కేంద్రంతో పాటు రాజాపూర్‌లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఎదుట నివాళులర్పించారు. ఆది కొమ్ము దానయ్య, మండల కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ ఖరీం, ఖానాపూర్ కుర్మయ్య, నర్సింహ్మా, సురేష్, పాల్గొన్నారు.

చారకొండ: ధర్మ సమాజ్ పార్టీ నాయకులు అంబేద్కర్‌కు విగ్రహానికి పూలమాల వేసి, కొవ్వొత్తులతో నివాళులర్పించారు.


చారకొండలో కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న యువకులు


వెల్దండలో..


ప్రశాంతినగర్‌లో ..


అచ్చంపేటలో


పదర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..


కోడేరులో


కల్వకుర్తిలో..


కొల్లాపూర్‌లో


తాడూరులో...

పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం

చారకొండ: గ్రామాల్లో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీడీఓ జయసుధ అధికారులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు, నర్సరీల నిర్వహణ, ఉపాధి కూలీల పేమెంట్స్, ఆధార్ సీడింగ్‌పై సమీక్షించారు. గ్రామాల్లో పరిశుభ్రతపై పంచాయతీ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఇంటి పన్నులు వసూలు చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీఓ వెంకటేష్, ఏపీఎం లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి అధికారులు, టీఏలు, ఎఫ్ఏలు ఉన్నారు.

నర్సరీల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ

గ్రామాల్లో నర్సరీల నిర్వహణ, వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీఓ జయసుధ అన్నారు. మండలంలోని తిమ్మాయిపల్లిలో బుధవారం నర్సరీ, కంపోస్టు షెడ్, పల్లే ప్రకృతి వనంలను ఆమె పరిశీలించారు. నర్సరీలో చేస్తున్న పనులు, బెడ్‌ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా నర్సరీ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీఓ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీఓ జయసుధ

ఎన్నికల్లో గెలుపోటములు సహజం

కల్వకుర్తిరూరల్: ఎన్నికల్లో గెలుపోటములు సహజమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ఓడినంత మాత్రన కార్యకర్తలెవ్వరు అధైర్య పడొద్దని కోరారు. పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని సూచించారు. సమావేశంలో చైర్మన్ ఎడ్మసత్యం, వైస్ ఎంపీపీ గోవర్ధన్, జంగయ్య, రుక్నుద్దీన్, బాలయ్య, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విజయ్‌గౌడ్

అసంపూర్తిగా అండర్ డ్రెయినేజీ

తెలకపల్లి: మండలంలోని గౌరారంలో అండర్ డ్రెయినేజీ పనులు అసంపూర్తిగా చేసి వదిలేశారు. ప్రభుత్వం నుంచి రూ.10 లక్షలు మంజూరయ్యాయి. సంబంధిత కాంట్రాక్టర్ గ్రామంలోని ఓవర్‌హెడ్‌ట్యాంక్ వెనక వీధి నుంచి సున్నం అగ్గి రాములు, కాంపల్లి బిచ్చమ్మ ఇంటి వరకు నిర్మించిన అండర్ డ్రెయినేజీ పనులు అసంపూర్తిగా చేశారు. అండర్ డ్రెయినేజీ పైపులు ఏర్పాటు చేసి పైన పూర్తిస్థాయిలో మట్టి పూడ్చలేదు. పైపుల పక్కల ఇళ్ల నుంచి వచ్చే మురుగు, వర్షపు నీరు చేరి దుర్గంధ వాసన వెదజల్లుతోందని గ్రామస్తులు వాపోయారు. దీనికి తోడు చెత్తచెదారం చేరి అపరిశుభ్రంగా దర్శనమిస్తోంది. దోమలు ఆవాసాలు ఏర్పర్చుకోవడంతో రాత్రివేళ దోమల బెడద అధికంగా ఉందని కాలనీవాసులు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న అండర్ డ్రెయినేజీ పూర్తి చేయాలని కోరుతున్నారు.


కనిపిస్తున్న డ్రెయినేజీ పైపులు

ఆహ్లాదకరంగా పల్లె ప్రకృతివనం


మాధవస్వామినగర్‌లో పచ్చని చెట్లు

పెంట్లవెల్లి: మండలంలోని మాధవస్వామినగర్‌లో పల్లెప్రకృతి వనం ఆకట్టుకుంటోంది. రెండేళ్ల కిందట ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతివనంలో నాటిన మొక్కలు ఏపుగా పెరిగాయి. దీంతో చెట్లు ఎంతో ఆకర్షణీయంగా దర్శనమిస్తున్నాయి. దాదాపు 3 వేలకు పైబడి చెట్లు ఉండటంతో ఆహ్లాదకరమైన వాతావరణం కనిపిస్తోంది. గ్రామస్తులు చెట్ల కింద సేద తీరుతూ ప్రకృతిని ఆస్వాదిస్తున్నారు.

ఏటీఎం లేక అవస్థలు

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో ఉన్న ఇండియన్ -1 ఏటీఎం సెంటర్‌లో సెప్టెంబర్ 1వ తేదీన గుర్తు తెలియని వ్యక్తులు ఏటీఎం మిషన్‌తో పాటు రూ.6 లక్షల నగదును దొంగలు ఎత్తుకెళ్లారు. నాలుగు నెలల నుంచి ఏటీఎం సౌకర్యం లేక వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే అదునుగా భావించి కొందరు దుకాణదారులు రూ.1000కి కమీషన్ తీసుకొని డబ్బులు ఇస్తున్నారు. పేదలు కమీషన్ ఇవ్వలేక ఉన్న నగదుతోనే సరిపెట్టుకొంటున్నారు. అత్యవసర పరిస్థితిలో దుకాణాదారులను ఆశ్రయించక తప్పడం లేదు. మండల కేంద్రంలో ఏటీఎంతో పాటు ఒక జాతీయ బ్యాంకును ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ కమిటీ ఎన్నిక

కొల్లాపూర్: ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడిగా యం.రాజేందర్‌గౌడ్(సాక్షి) ఎన్నికయ్యారు. బుధవారం పట్టణంలోని కేఎల్ఐ అతిథి గృహంలో మీడియా రిపోర్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కే.పుల్లయ్య, కేశవులు, ప్రధాన కార్యదర్శిగా సురేష్, ప్రచార కార్యదర్శిగా రాజేష్‌గౌడ్, కోశాధికారిగా నర్సింహ్మా, సహాయ కార్యదర్శులుగా శేఖర్, చాంద్‌పాషా, కమిటీ సభ్యులుగా గోవింద్, రాయుడు, ప్రదీప్, వెంకటేష్‌లు ఎన్నికయ్యారు.

దాడిచేసిన వారిపై కేసు నమోదు

వెల్దండ: మండలంలోని కుప్పగండ్ల గ్రామానికి చెందిన గోరటి కృష్ణపై ఈనెల 3వ తేదీన రాత్రి అదే గ్రామానికి చెందిన గోరటి రాజేష్, శంకర్‌లు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఇరువురి కుటుంబాల మధ్య నెలకొన్న గొడవల కారణంగా గోరటి కృష్ణపై దాడికి పాల్పడ్డారు. బుధవారం బాధితుడి ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

తడిసిన ధాన్యం.. ఆందోళనలో రైతులు



నాగర్‌కర్నూల్‌రూరల్: అల్పపీడనం కారణంగా జిల్లాలో మూడు రోజుల నుంచి ముసురు పట్టింది. వరికోత కోసిన రైతులు ధాన్యాన్ని కల్లాల్లో ఆరబెట్టారు. ముసురుతో రైతన్నలు నానా అవస్థలు పడుతున్నారు. ఆరబెట్టిన ధాన్యం తడవడంతో అన్నదాత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోతకు సిద్ధమవుతున్న వేళ ముసురుతో వరిపైరు నేలకొరిగింది. రెండు, మూడురోజులు ఇలాగే ముసురు పట్టితే ధాన్యం మొలకలు వచ్చే అవకాశం ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు.

ఎమ్మెల్యే వంశీకృష్ణకు మంత్రి ఇవ్వాలి

లింగాల: అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశం ఆయన మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన వంశీకృష్ణకు తగిన గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు మద్దతు ప్రకటిస్తూ తీర్మానించారు. సమావేశంలో ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మలుపు


పెంట్లవెల్లి, మల్లేశ్వరం గ్రామాల మధ్య ఉన్న మలుపు

పెంట్లవెల్లి: మండల కేంద్రం నుంచి మల్లేశ్వరం వెళ్లే ప్రధాన రహదారిలో ప్రమాదకరంగా మలుపు ఉంది. రోడ్డు పక్కనే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో ఎప్పుడు ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందోనని ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. మలుపు వద్ద ఎన్ని ప్రమాదాలు జరిగినా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోయారు. మలుపులో ఉన్న కంపచెట్లు తొలగించాలని కోరారు. అదేవిధంగా ట్రాన్స్‌ఫార్మర్‌ను మరో చోటికి తరలించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రయాణికులు అధికారులను కోరుతున్నారు.

సెల్‌ఫోన్లు అప్పగింత



వెల్దండ: ఇటీవల ఫోన్లు పోగొట్టుకున్న వారికి బుధవారం పోలీసులు బాధితులకు సెల్‌ఫోన్లు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ఫోన్లు పోగొట్టుకున్నట్లు యాప్‌లో వివరాలు నమోదు చేసి బాధితులు దరఖాస్తు చేసుకున్నారు. సాంకేతిక సిబ్బంది సహకారంతో మొత్తం నాలుగు ఫోన్లు గుర్తించామని పేర్కొన్నారు. బాధితులకు పోలీస్‌స్టేషన్‌లో ఫోన్లు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు. ఏఎస్ఐ కుమారస్వామి, జాకితుల్లా, సిబ్బంది సందీప్, అమర్‌సింగ్ తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక



కందనూలు: మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో బుధవారం రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ అండర్-17 బాలికల జట్టుకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఎస్ఆర్ పాఠశాల విద్యార్థులు హరిణి, ఇందు, అక్షిత ఎంపికయ్యారు. పాఠశాల ఫౌండర్ సి భాస్కర్ రావు, ప్రిన్సిపాల్ నరసింహమూర్తి, పాఠశాల యాజమాన్యం ఫసియొద్దీన్, వెంకటేశ్వర్ రావు, పీఈటీలు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.